RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 6
సంపుటి : 3, సంచిక : 315 | నవంబర్ 22, 2025 | వెల : రూ.3-00



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

4లో..

# రాంగ్ రూట్ ప్రమాదమే!

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**



రాంగ్ రూట్ ప్రయాణం పెరిగిపోవడంతో తెలంగాణ పోలీస్ శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. ట్రాఫిక్ రూల్స్‌ను పట్టించుకోకుండా ఎదురీత దిశలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదకర పరిస్థితులను సృష్టిస్తు న్నారని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నగరంలో ఇటీవలి కాలంలో జరిగిన అనేక ప్రమా దాలకు ఈ రకమైన నిర్లక్ష్యమే కారణమని పోలీసులు పేర్కొన్నారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ఇతర వాహనదారులు అయోమయంలో పడుతుండటమే కాక, ఢీకొనే అవకాశం కూడా పెరుగుతుందని ట్రాఫిక్ విభాగం తెలిపింది. ముఖ్యంగా బిజీ రోడ్లపై ఈ రకమైన ఉల్లంఘనల వల్ల ప్రమాదాలు గణనీయంగా పెరిగాయని పోలీసులు చెబుతున్నారు. తమ ప్రాణాలతో పాటు కుటుంబాలను బాధలో ముంచే ఇటువంటి చర్యలు ఎవరూ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవులు నిర్వహించనున్నట్లు పోలీసులు వెల్లడించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారికి భారీ జరిమానాలు, అవసరమైతే కౌన్సెలింగ్ కూడా ఏర్పాటు




చేయనున్నట్లు అధికారులు తెలిపారు. చట్టాన్ని పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యతగా గుర్తుచేశారు. సురక్షిత రవాణా కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, స్వల్ప నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. రోడ్డు భద్రత అంటే మన భద్రతగా భావించి, క్రమశిక్షణతో ప్రయాణించాలని ప్రజలకు సూచించారు.



## తెలంగాణ విద్యార్థుల జాతీయ విజయం

- ఈఎంఆర్ఎస్ స్పోర్ట్స్ మీట్‌లో రికార్డు సృష్టి
- సీఎం రేవంత్ రెడ్డి అభినందనల

**వేద న్యూస్, హైదరాబాద్ :**

ఒడిశాలోని రూర్కేలాలో నవంబర్ 11 నుంచి 15 వరకు జరిగిన 4వ జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ 2025లో తెలంగాణ విద్యార్థులు దేశాన్ని ఆశ్చర్యపరిచే రీతిలో మెరిశారు. వివిధ క్రీడా విభాగాల్లో రికార్డు స్థాయిలో పతకాలు గెలుచుకుని ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను రాష్ట్ర ఖాతాలో వేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులోనూ ఇదే ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ జాతీయ క్రీడల్లో తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని 23 పాఠశాలల నుంచి మొత్తం 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు చెందిన 5,500 మందికి పైగా ఈఎంఆర్ఎస్ విద్యార్థులు బరిలో

మిగతా 3వ పేజీలో..

## ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం



**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ పేరుతో నిర్వహిస్తున్న రెండు రోజుల ఫిల్మ్ ఫెస్టివల్‌లో భాగంగా రెండవ రోజు మీడియా సెంటర్ మరియు మూవీ స్క్రీనింగ్ కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మాతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యం, పర్యావరణ సంపద, శాంతి-సహజీవన భావాలు ప్రత్యేకతగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ఈశాన్య ప్రాంతాల నుంచి వచ్చి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులేనని, వారి సంస్కృతి-సంప్రదాయాలను గౌరవించడం ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక వేదికలు పరస్పర అవగాహన పెంపొందించేందుకు, రెండు ప్రాంతాల మధ్య బంధాన్ని బలపరచేందుకు కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రి వాకిటి శ్రీహరి, చైర్మన్ దిల్ రాజు, పలువురు సినీ ప్రముఖులు, ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళలు-సంస్కృతుల ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క


**వేద న్యూస్, హైదరాబాద్ :**



హైదరాబాద్ జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ విద్యార్థులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో విద్య, నైపుణ్యాలు, ఉపాధి రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. జేఎన్టీయూ వేలాది మంది ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పరిపాలకులను తయారు చేసి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. యూనివర్సిటీలోని అన్ని పెండింగ్ సమస్యలకు త్వరిత పరిష్కారం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందుకోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి వచ్చిన రూ.800 కోట్ల ప్రతిపాదనలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన ప్రత్యేక సూచనలు చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, పుస్తకాలు, ల్యాబ్‌లు, పరిశోధన, ఆవిష్కరణలకు మరింత సమయం కేటాయించాలని సూచించారు. ప్రస్తుత స్టార్టప్ యుగంలో తెలంగాణ దేశంలోనే ప్రధాన ఆవిష్కరణ కేంద్రంగా ఎదుగుతోందని, ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జేఎన్టీయూ వేదికగా జరిగిన ఈ వేడుకల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా సంస్కరణలు, భవిష్యత్ లక్ష్యాలు, పరిశోధనాభివృద్ధి ప్రణాళికలు ప్రధాన చర్చాంశాలుగా నిలిచాయి. విద్యార్థులు-పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని ఇంకా బలోపేతం చేయాలని భట్టి విక్రమార్క తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి

**వేద న్యూస్, తిరుమల :**



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని శుక్రవారం ఉదయం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దర్శించుకున్నారు. ముందుగా పద్మావతి విశ్రాంతి భవనం నుండి బయలు దేరిన ఆమె తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీ భూ వరహస్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి టిటిడి ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె వెంటరాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్రపతికి వేదాశీర్వచనం చేశారు. ఛైర్మన్, ఈవో శ్రీవారి చిత్ర పటాన్ని తీర్థప్రసాదాలను,

మిగతా 3వ పేజీలో..

## రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన సీఎం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి బేగం పేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్రపతి కి ఘన స్వాగతం పలికారు. బొల్లారం రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న భారతీయ కళా మహోత్సవం (రెండవ ఎడిషన్) ప్రారంభించడానికి రాష్ట్రపతి నగరానికి వచ్చారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు త్రివిధ దళాలకు చెందిన ప్రతినిధులు, నగర ప్రముఖులు ఉన్నారు.



మృదు స్వభావి, కర్మ సిద్ధాంతాన్ని మనసా వాచా కర్మేనా అనుసరించే ఆచరణశీలి, పరిశోధనాత్మక పాత్రికేయుడు, ప్రజలలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తున్న జర్నలిస్టు, "వేద న్యూస్" తెలుగు దినపత్రిక సంపాదకుడు కృష్ణ గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**– "వేద న్యూస్" టీమ్**

వేద న్యూస్


శనివారం, నవంబర్ 22, 2025

## టీఎస్‌జేయూ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్

### – కార్యనిర్వహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్



గన్ను కార్తీక్



తుంగ కౌశిక్

**వేద న్యూస్, జనగామ :**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ పేర్కొన్నారు. పట్టణం లోని కెమిస్ట్ భవన్‌లో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.శివకుమార్, గౌరవ సలహాదారుడు చీల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన కార్యవర్గ సమావేశంలో కార్తీక్ కు నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా కార్యనిర్వహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్ ను నియమించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పలు తీర్మాణాలు చేశారు. గతంలో ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర కమిటీకి, చీల కిరణ్కు జాతీయ కమిటీకి సిఫార్స్ చేస్తూ తీర్మానించారు. అలాగే రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు నిర్వహిం చడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో జిల్లా కమిటీ ముందజలో నడిచే విధంగా పలు ప్రణాళికలు రూపొందించారు. సమావేశంలో టీఎస్‌జేయూ జిల్లా కోశాధికారి కొన్నె ఉపేందర్, టీఎస్‌జేయూ జిల్లా ఉపాధ్యక్షులు గంగి శెట్టి మహేశ్‌కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పి.రాజు, కార్యవర్గ సభ్యులు కొండ శ్రీనివాస్, పి.అనీల్‌బాబు, గండు రాజు, సల్ల రవీందర్, అఫ్రోజ్, ఓంకార్, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**వేద న్యూస్, హనుమకొండ :**

రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడేఒషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం టీడబ్ల్యూ జేఎఫ్ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వత ంగా పరిష్కరించాలి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు పొడగించడంతో గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్కార్డులు ఉన్నాయని, వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇతర ఏ ఆసుపత్రులోనూ వీటితో చికిత్సను అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యా య, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మి కుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తున్నదన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిందని, వేలాది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, సధిరం కుమార్, కుంటమల్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్థాయి కాంప్లెక్స్ సమావేశం



**వేద న్యూస్,శాయంపేట:**

ప్రైమరీ స్థాయి కాంప్లెక్ సమావేశం జడ్పీహెచ్ఎస్ పెద్దకోడెపాక లో ఎం సారయ్య స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధ్యక్షతన ఎంఈఓ జి బిక్షపతి హాజరైనారు .ముఖ్యంగా ఎఫ్ఎల్ఎం పైన చర్చించి మండలంలోని వివిధ పాఠశాలల నుండి హెచ్ ఎంలు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాంప్లెక్స్ హెచ్ ఎం మాట్లాడుతూ మిడ్ లైన్ టెస్ట్ కి విద్యార్థులను ఎలా సిద్ధం చేయాలనీ, ఎఫ్ఎల్ ఎస్ (ఫౌండేషనల్ లెర్నింగ్ సర్వే కి )కూడా విద్యార్థులను సిద్ధం చేయాలని వారు కోరారు. ఎఫ్ ఆర్ ఎస్ లో హాజరు ఉదయం తొమ్మిది లోపే నమోదు చేయాలనీ వారు కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన పెద్దకోడెపాక గ్రామ రజక కులస్తులు



**వేద న్యూస్, శాయంపేట :**

పెద్దకోడెపాక గ్రామ మడేలయ్య రజక సంఘం నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను హన్మకొండ లోని వారి గృహంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని చాకలి రేవు కుడి చెరువు వద్ద కులదైవమైన మడేలయ్య ఆలయం నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, శ్రీ మడేలయ్య, శ్రీ సీతల దేవత, శ్రీ ఈదమ్మ, శ్రీ వినాయకుడు, శ్రీ నంది శ్రీ శివలింగం విగ్రహాలను బహుకరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.

## బీజేపీ స్టేట్ చీఫ్‌ను కలిసిన శివ



**వేద న్యూస్, వరంగల్:**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును హైదరాబాద్ లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో హనుమకొండ జిల్లా శాయంపేట మండల బీజేపీ యువ నాయకుడు లడె శివ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాంచందర్‌రావు నాయ కత్వంలో తెలంగాణ బీజేపీ మరింత బలపడుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. పార్టీ విస్తరణ, బలోపేతంపై వారు సానుకూలంగా చర్చించినట్టు సమాచారం. యువత పార్టీకి ఆస్తి అని, గ్రామ స్థాయి నుంచి ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారని పేర్కొన్నారు.

## టీఆర్ఆర్ఎస్ జిల్లా సలహాదారుగా సుధాకర్‌రావు



**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పాకా ల శ్రీహరి రావు ఆదేశాలు, ఉమ్మడి వరంగల్‌జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు సూచన మేరకు రక్షణ సమితి హనుమకొండ జిల్లా సలహాదారుగా సుకినె సుధాకర్‌రావును నియమించినట్టు కిషన్ రావు తెలిపారు. శుక్రవారం సుధకార్‌రావుకు నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. కార్య క్రమంలో హనుమ కొండ జిల్లా రక్షణ సమితి అధ్యక్షులు భాస్కర్ హింగె, నాయకులు రామారావు, మాధవరావు,లస్కర్ మధుకర్, కోలే విజయ్ కుమార్ పాల్గొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కిషన్ రావు, హనుమ కొండ జిల్లా అధ్యక్షులుభాస్కర్‌లకు సుధాకర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. తన సలహాదారుగా బాధ్యత ల్లో భాగంగా రైతులకుఎదురయ్యే సమస్యలను అధికారులకు తెలియజేసి..పరిష్కారం కావడంలో తన వంతు శ్రమ కొనసాగిస్తానని సుధాకర్ పేర్కొన్నారు.

# వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండలం నేరేడుపల్లి, ప్రగతిసింగారం, వసంతాపూర్ , కొప్పుల గ్రామాలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి సియస్ఐబిజెయం

# ఉన్నత పాఠశాల విద్యార్థులు



**వేద న్యూస్ ,శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి సియస్ఐబిజెయం ఉన్నత పాఠశాల విద్యార్థులు రుత్వీక, హస్మిత , ప్రజ్వల్ కుమార్ అర్హతను సాధించారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బిక్షపతి పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మంచి ప్రతిభను కనపరచి మండలానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని వారు అన్నారు. తర్వాత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి. అనిల్ కుమార్ , పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డి. రాజన్న పాల్గొన్నారు.

# విజయవంతంగా చెకుముకి పరీక్ష



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం అయిందని వెంకట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య తిరుపతి, మాట్లాడుతూ సైన్స్ వల్ల మానవాళికి ఉపయోగపడే అనేక ఆవిష్కరణలు జరుగుతున్నాయి విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఎదగాలని కోరారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెన్న మాధవుని రామరాజు, మాట్లాడుతూ విద్యార్థులలో పాఠశాల స్థాయి నుంచి తాత్విక ఆలోచనలు సృజనాత్మకతను శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడానికి ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుంది విద్యార్దులను ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింప చేస్తుంది. చెకుముకి అనగా ఆదిమానవుడు నిప్పు కనుక్కునే సందర్భంలో రెండు రాళ్ళను రాపిడికి గురిచేసినప్పుడు చెకుముకి శబ్దంతో నిప్పు కనుగొనడం జరిగింది. కాబట్టి చెకుముకి టాలెంట్ టెస్ట్ అనే పేరు పెట్టడం జరిగింది, ముఖ్యంగా పాఠశాల స్థాయి నవంబర్ 7 నాడు సివి రామన్ జయంతి, పురస్కరించుకొని పాఠశాల స్థాయి చెక్క ముక్క టాలెంట్ టెస్ట్ ను ప్రారంబించడం జరిగింది. మండల స్థాయి నవంబర్ 21 సివి రామన్, వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు చేయడం జరిగింది. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మూఢనమ్మకాలు విడనాడాలని తెలియజేశారు. శుక్రవారం నిర్వ హించినటువంటి బోయినిపల్లి మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ హైస్కూల్ కోదురుపాక విద్యార్థులు అలాగే మోడల్ స్కూల్ బోయినిపల్లి విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాబడినారని బోయినిపల్లి మండల జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గుండు నర్సయ్య, కో కన్వీనర్ వెంకటరమణ, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, కే రాములు, జి రమేష్, ఎం పద్మావతి, మధుసూదన్ రావు, సురేందర్ రెడ్డి, మొదలైన ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ




**వేద న్యూస్, శాయంపేట:** వార్షిక తనిఖీలో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్ ను శుక్రవారం పరిసరాలను పరకాల ఏసీపీ సతీష్ బాబు క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసులతో పరేడ్ నిర్వహించి వారి విధులు, తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలన్నారు. గ్రామీణ పోలీస్ వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామీణ ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్ చెక్ చేసిన అనంతరం తగిన సూచనలు అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ పి. రంజిత్ రావ్ , ఎస్సై జక్కుల. పరమేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థుల జాతీయ విజయం

దిగిన నేపథ్యంలో తెలంగాణ విద్యార్థుల పతకాల వర్షం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్ వంటి వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో విద్యార్థుల ప్రతిభ స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ క్రీడల్లో మొత్తం 22 విభాగాలు నిర్వహించగా, 15 వ్యక్తిగత ఈవెంట్లు, 7 జట్టు ఈవెంట్లన్నీ పోటీ వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితం చేశాయి. వాటిలో దాదాపు అన్ని విభాగాల్లోనూ తెలంగాణ విద్యార్థులు అగ్రస్థానాలను సాధించడం రాష్ట్ర స్థాయి క్రీడా విధానాలు, శిక్షణా ప్రమాణాలు ఎంత బలంగా ఉన్నాయో మరోసారి నిరూపించింది. క్రీడాస్ఫూర్తితో అద్భుత ప్రదర్శన చేసిన విద్యార్థులు జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిష్ఠను పెంచారు. మొత్తం 230 పతకాలు 88 బంగారు, 66 వెండి, 76 కాంస్య పతకాలు సాధించి, 714 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న రాష్ట్ర విద్యార్థులు ఈ విజయానంతరం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సీఎం విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, రాష్ట్ర క్రీడా రంగంలో మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి

టీటీడీ 2026 క్యాలెండర్, డైరీలను రాష్ట్రపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకి దేవి, భాను ప్రకాష్ రెడ్డి, సీవీఎస్వో మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.




## 17 లక్షల ఇళ్ల నిర్మాణానికి భారీ ప్రణాళిక

**వేద న్యూస్, అమరావతి :**

రాష్ట్రంలో 'అందరికీ ఇళ్లు' లక్ష్యాన్ని వేగంగా నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహనిర్మాణ శాఖపై కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న మూడు సంవత్సరాల్లో 17 లక్షల ఇళ్లను నిర్మించాల్సిందిగా అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు లక్షలకు పైగా ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు పూర్తయ్యాయని, ఈ వేగాన్ని కొనసాగిస్తూ వచ్చే ఉగాది నాటికి ఐదు లక్షల ఇళ్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి మూడు నెలలకోసారి పెద్ద ఎత్తున గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత తప్పనిసరి అని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుత సర్వేను వేగంగా పూర్తి చేసి, అర్హుల జాబితాను గ్రామాల్లో ప్రజల ముందుంచాలని ఆదేశించారు. లబ్ధిదారులకు స్థలం అవసరమైతే కేటాయించాలనీ, సొంత స్థలం ఉన్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని సూచించారు. ప్రతి వివరమూ ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కింద అందిస్తున్న అదనపు సాయాన్ని ఇకపై ముస్లింలకు కూడా వర్తింపజేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలోని 18 వేల మంది ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి రూ.50 వేల చొప్పున అదనపు సాయం అందనుందని తెలిపారు. ఈ ప్రక్రియకు రూ.90 కోట్లు అవసరమవుతాయని వివరించారు. సామాజిక న్యాయం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద 2014-19 మధ్య నిర్మించిన ఇళ్లకు రూ.920 కోట్ల బిల్లులు గత ప్రభుత్వ నిర్ణయాలతో పెండింగ్‌లో ఉన్నాయని సీఎం అన్నారు. ఈ బిల్లులను తిరిగి రాబట్టేందుకు కేంద్రంతో వెంటనే చర్చలు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. గతంలో నరేగా బిల్లులు రాబట్టినట్టే, ఈ బిల్లులను కూడా సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, టిడ్కో అధికారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం



**వేద న్యూస్ డెస్క్:**

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా రైతులకు ఎక్కువ లాభాలు అందే మార్గాలను అన్వేషించాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో వ్యవసాయ శాఖపై జరిగిన సమీక్షలో సీఎం పాల్గొనగా, ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ఆన్‌లైన్? ద్వారా హాజరయ్యారు. వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొని పలు అంశాలను వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధి చెందితే రైతుల ఆదాయం రెట్టింపు కావడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల నిల్వ, ప్రాసెసింగ్, ఎగుమతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ నెల 24 నుంచి 29 వరకు, అలాగే డిసెంబరు 3న జరగనున్న 'రైతన్నా-మీ కోసం' కార్యక్రమంలో తానే స్వయంగా పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడతానని సీఎం తెలిపారు. రైతుల సమస్యలు, అవసరాలపై ప్రత్యక్ష అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారనున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

# ఏక్ పేడ్ మా కే నామ్



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో మై భారత్, ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, పిలుపు మేరకు(ఏక్ పేడ్ మా కే నామ్) తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలక్ట్రిషన్, అలాగే ఎస్సై రైటింగ్, పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మై భారత్ వాలంటరీ గంగిపెల్లి స్వామి కుమార్, మాట్లాడుతూ విద్యార్థులందరూ పర్యావరణాన్ని, కాపాడుతూ మన రోజు వారి దినచర్యలో పర్యావరణ రహిత, వాడకాలను ప్రోత్సహించాలని మన కుటుంబ సభ్యులను, అలాగే గ్రామస్తులకు, అవగాహన కల్పించే విధంగా విద్యార్థులందరూ ముందుకు రావాలని అలాగే తమ తల్లి, పేరు మీద ఒక మొక్కను, నాటాలని అంతే బాధ్యతగా మొక్కను రక్షించే విధంగా బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం పోటీ లో గెలిచిన విద్యార్థులకు, బహుమతులను అందజేసి మొక్కలు, నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్, అధ్యాపకులు రాజు, సత్యనారాయణ, తిరుమల్, అలాగే గంగిపెల్లి రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని సులేమాన్ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో లయన్స్ కంటి ఆసుపత్రి రకాసిపెట్ వారి సహాకరముతో కంటి నిపుణులు సతీష్ చే 54 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 11 మందికి మోతిబిందు ఉన్నట్టు గుర్తించి వారికి ఆపరేషన్ నిమిత్తం లయన్స్ కంటి ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది ఇందులో అవసరమైన రోగులకు కంటి చుక్కల మందులు మరియు నొప్పుల మాత్రలు ఉచితంగా ఇవ్వడమైనది. ఈయొక్క కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కెవి మోహన్, జిల్లా చైర్మన్ లయన్ శ్యామ్ సుందర్ పహడే, కార్యదర్శి లయన్ గుండూరు ప్రశాంత్ గౌడ్, సభ్యులు లయన్ పుట్టి సాగర్, లయన్ మల్లేష్ మరియు క్యాంప్ ఇంచార్జ్ హన్మంత్ రావు, గ్రామ మాజీ సర్పంచ్ షేఖ్ ఖాదర్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



**వేద న్యూస్, మెట్ పల్లి:**

జన విజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతమైనట్టు మండల కోఆర్డినేటర్ సీర్నంచ రవీందర్ ,పుప్పాల నాగన్న లు తెలిపారు. మెట్పల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాసినట్టు వారు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్ష నిర్వహణలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రథమ ,ద్వితీయ స్థానాలను సోషల్ వెల్ఫేర్ పాఠశాల పెద్దాపూర్ ,ఉన్నత పాఠశాల జగ్గసాగర్ ఎంపికైనట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసరాములు ,మోహన్, వెంకటేశ్వరరావు, మురళి, గన్నారం నరసింహ చారి పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**- సీపీ సన్ ప్రీత్ సింగ్**

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**



శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ మెడికవర్ హాస్పటల్ సహకారంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నిరంతరం విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, ఫిజిషియన్, న్యూరాలజిస్ట్ గాస్ట్రోఎంటరాలజిస్ట్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఈ శిబిరానికి తరలి వచ్చిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేపట్టడంతో పాటు వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి బోన్ మినరల్ డెన్సిటీ,లిపిడ్ ప్రొఫైల్, ఎలక్ట్రోకార్డియోగ్రామ్, 2డీ ఈకో, లివర్ ఫంక్షన్ టెస్ట్, రాండమ్ బ్లడ్ షుగర్,కంప్లీట్ బ్లడ్ పిక్చర్ లాంటి వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని, ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలని అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడికవర్ యాజమాన్యం తో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హన్మకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నుండి సుమారు 5 లక్షల విలువైన మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభా కర్ రావు, బాల స్వామితో పాటు వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య,ఆర్. ఐ లు, మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణహిత "కలివి వనం"

**వేద న్యూస్, వరంగల్:**

ఆదాయానికి మాత్రమే ప్రాముఖ్యతనిస్తూ కమర్షియల్ సినిమాలను తీస్తున్న ఈ రోజులలో ధైర్యం చేసి పర్యావరణ రక్షణ కోసం తీసిన సినిమా "కలివి వనం ".పర్యావరణ సంరక్షణ కథే ఈ సినిమా సారాంశం. పంచభూతాలైన భూమి, జలం, అగ్ని, ఆకాశం, వాయువు పేర్లను విద్యార్థులకు పెట్టి విద్యార్థులతోనే పాత్రలు సృష్టించి హరిత టీచర్, భూమయ్య అనే రైతు, ఆకాష్, పవన్, అగ్ని, మొదలగు పాత్రలతో చిన్ననాటి నుండే ప్రకృతిపట్ల అవగాహన, సంరక్షణ బాధ్యతలను నేర్చుకొని కార్పొరేట్ అభివృద్ధి ముసుగులో వ్యవస్థలు చేస్తున్న పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా పోరాడి ప్రకృతిని సంరక్షించుకునే ఇతిహాసమే ఈ సినిమా దృశ్యరూపం. ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తాయి. దర్శకులు రాజ నరేంద్ర దర్శకత్వంలో తొలిసారి తెలుగు మాధ్యమంగా వచ్చిన సినిమా దృశ్యరూపం ఇది. సమయ సందర్భోచితంగా మంచి కథనం, గేయ సాహిత్యం, మధురమైన సుపరిచిత గాత్రాలతో చెవులకింపు కలిగిస్తూ కనువిందుచేసే ప్రతీ పౌరుని బాధ్యతను తెలియచేసే దృశ్యకావ్యం. ఈ చిత్రం ప్రమోషన్స్ లో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ పాల్గొన్నది. "ఆస్వాదించండి, అర్థం చేసుకోండి, ఆధరించండి, ఆచరించండి, అందరికి చూపండి, ప్రచారం చేయండి. ఈ అందమైన ప్రకృతి, పర్యావరణం, సహజ వనరులు, పంచభూతాలను సుస్థిర స్థితిలో రేపటి తరాలకు మిగిలిస్తూ పర్యావరణాన్నికూడా ఒక ఆస్తిలా ఇవ్వండి." అనే సందేశాన్ని ఈ చిత్రం సమాజానికి ఇస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.



వేద న్యూస్

శనివారం, నవంబర్ 22, 2025

# ఘనంగా ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం

**- దేశాయిపేట ముదిరాజ్ సంఘంలో జెండా ఆవిష్కరణ**



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ ముదిరాజ్ సంఘం దేశాయిపేట భవనంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నగర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్య స్వామి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమాజ అభివృద్ధికి అందరూ ఏకమవ్వాలని, విద్య, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, ముదిరాజ్ యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విప్ప సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు సంగినేని రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆర్గనైజర్ విప్ప సుధాకర్, సారయ్య, రాజన్ బాబు, బయ్య రాజు, ముత్యాల బాబు, సృజన్, అనిల్, లక్కరాజు, రాకేష్, సతీష్, బిక్షపతి, రవి, కిషన్, వెంకటేష్, కుమారస్వామి, సుధాకర్, విప్ప రాజు, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్, ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

- **జిల్లా అడిషనల్ కలెక్టరుకు వినతి పత్రం ఇచ్చిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**
- **జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలని విజ్ఞప్తి**

**వేద న్యూస్, హనుమకొండ :**

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి. రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టిబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంత వరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమని ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించి జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ



డబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దామర రాజేందర్, కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**- మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

రాష్ట్రం లోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ ల కుల వృత్తి అయిన మత్స్యకారుల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమకొండలోని చౌరస్తా నుండి 8వ డివిజన్ గుడి బండల్ ప్రాంతం వరకు ర్యాలీ నిర్వహించి గుడిబండల్ లో మెపా జెండా ఎగురవేసారు.మెపా పిలుపు మేరకు కార్యక్రమానికి వచ్చిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రతినిధి, జిల్లా యువజన నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డిని సన్మానించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులను సన్మానించుకోవడం హర్షనీయం అన్నారు. ఇకనుండి ప్రతి సంవత్సరం మెపా ఆధ్వర్యంలో మత్స్యకారుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముదిరాజ్ ల కులదైవం పెద్దమ్మతల్లి బోనాల పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆ రోజును సెలవుదినంగా ప్రకటించాలని ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఒక భవనాన్ని హన్మకొండ నగరంలో నిర్మించడం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సమిష్టిగా పోరాడితేనే ముదిరాజులు హక్కులు సాధించుకోగలరని హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ విద్యార్థుల కోసం నగరం లో భవనం నిర్మాణానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్ ముదిరాజ్, మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమకొండ,ములుగు జిల్లాల అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్,అచ్చునూరి కిషన్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్,మట్టేపల్లి సాంబయ్య,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ,ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము ముదిరాజ్, 8వ డివిజన్ అధ్యక్షులు నర్ర దయాకర్,కార్యదర్శి మహేష్,యూత్ అధ్యక్షులు గోనెల సాగర్,తెప్ప రాజు, రమేష్,గోనెల శివరాజ్, ప్రసాద్,గోనెల ఎల్లస్వామి , బాలబోయిన రాజు , కాటబోయిన రాజు,ఇప్ప రాకేష్,పెద్దమ్మల రాకేష్ ముదిరాజ్ లతో పాటు ముదిరాజ్ మహిళ ప్రతినిధులు అనురాధ,శోభారాణి, సుస్మ చంద్ర,కాటాబోయిన సునీత,సమ్మక్క, శారద, సరస్వతి, అనుప్రియ రమ,శ్రీలత, జలజరీ, గోనెల ఉమ,వినోద,స్వప్న పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు పంది సమ్మయ్య,చిల్ల రవీందర్ , బయ్య అజయ్ ముదిరాజ్, కోడిశాల శ్రీకాంత్ ముదిరాజ్, ఇప్ప సుక్కాయ్య ముదిరాజ్, ఇప్ప సదానందం ముదిరాజ్, పెద్దమ్మల సురేందర్ ముదిరాజ్, రావుల వీరస్వామి ముదిరాజ్, పెద్దమ్మల అశోక్ ముదిరాజ్,ఇప్ప ప్రభాకర్ ముదిరాజ్ లతో పాటు వివిధ జిల్లాల డివిజన్ , మండల బాధ్యులు సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ కాసులహారం శోభాయాత్ర

- **గజ, గరుడ వాహనాల్లో అమ్మవారికి అలంకరణ**
- **టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్**

**వేద న్యూస్, తిరుపతి :**

తిరుమల శ్రీవారి లక్ష్మీ కాసులహారం శోభాయాత్ర శుక్రవారం తిరుచానూరులో వైభవంగా జరిగింది. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి లక్ష్మీ కాసులహారాన్ని తిరుచానూరులోని శిల్పారామం - పసుపుమండపం వద్దకు తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్రగా మాడ వీధుల గుండా ఆలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో మాట్లాడుతూ, శ్రీవారి ఆభరణాలలో లక్ష్మీ కాసులహారం అత్యంత ప్రధానమైందని, పౌర్ణమి గరుడసేవ సందర్భంగా ఈ హారాన్ని శ్రీ మలయ ప్పస్వామి వారికి అలంకరిస్తామని తెలిపారు. సాక్షాత్తు స్వామి వారు ధరించే ఈ హారాన్ని గజవాహనం, గరుడ వాహన సేవల సంద ర్భంగా శ్రీ ప ద్మావతి అమ్మ వారి కి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంద న్నారు. సోమవారం రాత్రి జరుగనున్న గజ వాహనానికి విస్తృతంగా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జేఈఓ శ్రీ వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వరంగల్ సర్కిల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన సీఎండీ

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



వరంగల్ ములుగు రోడ్ లో నూతనంగా నిర్మించే వరంగల్ సర్కిల్ కార్యాలయ నిర్మాణ పనులను శుక్రవారం ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పరిశీలించారు. అలాగే వరంగల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్ నిర్మాణ పనులను కూడా పరిశీలించి తగు సూచనలు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే గణతంత్ర దినోత్సవానికి పనులు పూర్తి కావాలని ఆదేశించినట్లు తెలిపారు. పనుల పురోగతి పై చర్చిస్తూ చాలా అధునాతనంగా తీర్చిదిద్దాలని , పచ్చదనం, మొక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. వరంగల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్ డిసెంబర్ 31 వరకు పూర్తి అయ్యేలా అన్ని సత్వర చర్యలు చేపడుతూ పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో వరంగల్ ఎస్ఈ కాసిడి గౌతమ్ రెడ్డి , డిఈ ఆనందం , అనిల్ కుమార్ , ఈఈ సివిల్ వెంకటేశ్వర్లు , వెంకట్రామ్ ఏ.డీఈ సివిల్ ప్రణయ్ , ఏ.ఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న విష్ణు రెడ్డి



**వేద న్యూస్, హనుమకొండ :**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ఏనుగుల గడ్డలో ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొని ,ముదిరాజ్ సంఘం జెండా ఎగురవేసి, మత్స్యకారులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ లు సమాజం విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలంటే లక్ష్యపూర్వక కార్యక్రమాలు అవసరమని అన్నారు. సమాజ అభివృద్ధికి నైపుణ్యాలు కీలకమని, యువత అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈపీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,కార్యదర్శి నేరటి రాజు,మందల సమ్మయ్య,డివిజన్ అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు

**వేద న్యూస్, హనుమకొండ :**



జడ్పీహెచ్ఎస్ తాడిచెర్ల పాఠశాలలో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు 2025లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు లో జడ్పీహెచ్ఎస్ పెద్దతుండ్ల విద్యార్థులు రామ్ చరణ్, అక్షిత, జస్వంత్ లు మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి తిరుపతి వారిని అభినందించారు. అలాగే విదార్థులకు సర్టిఫికెట్లు మెమెంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్ శర్మ, ఐ మహేందర్, సుజాత, గోపీనాయక్, రవీందర్, ఓఎస్ సందీప్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# దాస్యం దమ్ముంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి రా

**- కాంగ్రెస్ యువ నాయకులు తోట పవన్**

**వేద న్యూస్, హనుమకొండ బ్యూరో:**



వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ గన్మెన్లు లేకుండా హనుమకొండ బస్ స్టాండ్ కి వెళ్ళమని అక్కడి చిరువ్యాపరస్థులు నీకు బుద్ది చెబుతారు అని విసిరిన సవాలును స్వీకరించిన నాయిని వెంటనే స్పందించి హనుమకొండ బస్ స్టాండ్ కి గున్మెన్లు లేకుండా వెళ్లారు. కాగా దాస్యం వినయ్ భాస్కర్ సవాలుకు తోట పవన్ ప్రతి సవాలు విసిరారు. దాస్యం వినయ్ భాస్కర్ కు దమ్ముంటే బీఆర్ఎస్ హయాంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లమని వెళ్తే అక్కడి ప్రజలే దేహశుద్ధి చేస్తారని ఘాటుగా మండిపడ్డారు. చిరువ్యాపరస్థులను రెచ్చగొట్టి దాస్యం వినయ్ భాస్కర్ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని తోట పవన్ ఆరోపించారు. చిరువ్యాపరస్థులకు, ప్రజలకు, మేధావులకు దాస్యం రౌడీయిజం, భూ కబ్జాలు గురించి పూర్తిగా అవగాహన ఉన్నది కాబట్టే ఓటుతో బుద్ధి చెప్పారు అని అన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

వేద న్యూస్

శనివారం, నవంబర్ 22, 2025

# భారత తత్వం ప్రపంచానికి మార్గదర్శకం

- సీఎం యోగి ఆదిత్యనాథ్



**వేద న్యూస్, డెస్క్:**

"వసుధైవ కుటుంబకం- ప్రపంచం అంతా ఒక కుటుంబం" అనే భావన భారత దేశానికి వేల ఏళ్లుగా మార్గదర్శకమని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. లక్నోలో నిర్వహించిన ప్రపంచ ప్రధాన న్యాయ మూర్తుల 26వ అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ఈ సందేశాన్ని ప్రస్తావించారు. సదస్సు సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సృజనాత్మక కార్యక్రమాలను సీఎం యోగి ప్రత్యేకంగా వీక్షించారు. భారతీయ సంస్కృతిలో ఉన్న విశ్వమానవతా విలువలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. 'వసుధైవ కుటుంబకం' భావనను ప్రపంచానికి మరింత స్పష్టంగా పరిచయం చేయడంలో ఈ కాన్ఫరెన్స్ విజయవంతం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచ న్యాయరంగ ప్రముఖులు, పూర్వ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయవేత్తలు, వివిధ దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వారికి సీఎం యోగి ఆదరపూర్వక స్వాగతం పలుకుతూ, కార్యక్రమం విజయవంతం కావాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ న్యాయవ్యవస్థ ఆత్మలో ఉన్న విలువలు, సంస్కృతి, ధర్మం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయని, ఇలాంటి అంతర్జాతీయ వేదికలు దేశ ప్రతిష్ఠను మరింత పెంచుతాయని యోగి పేర్కొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా వసంతోత్సవం

**వేద న్యూస్, తిరుపతి :**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో శుక్రవారం సాయంత్రం వసంతోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం, సాయంత్రం వాహనసేవల్లో పాల్గొని అలసిపోయిన అమ్మవారికి ఉపశమనం కల్పించేందుకు వసంతోత్సవం నిర్వహించారు. దీనిని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. వసంతోత్సవంలో భాగంగా చందనంతోపాటు పలురకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అమ్మవారికి విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం చల్లదనం కోసం చందనం జలాన్ని మాడ వీధుల్లో భక్తులు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, అర్చకులు ఉత్సాహంగా భక్తులపై వసంతాలు చల్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిఖత్ జరీన్ యువతకు స్ఫూర్తిదాయకం

- తెలంగాణ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిఖత్

**వేద న్యూస్, హైదరాబాద్ :**



గ్రేటర్ నోయిడాలో జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో 51 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించి మరోసారి భారత పేరును ప్రపంచ వేదికపై గర్వంగా నిలబెట్టిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నిఖత్ సాధించిన ఈ విజయంతో భారత బాక్సింగ్ మళ్లీ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించి ందని ఆయన పేర్కొన్నారు. నిఖత్ జరీన్ శిక్షణ, పట్టుదల, క్రమశిక్షణ, పోరాటస్ఫూర్తి యువతకు స్ఫూర్తిదాయకమని మంత్రి తెలిపారు. గట్టి పోటీ మధ్య స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడం సాధారణ విషయం కాదని, ఇది ఆమె కృషి, సంకల్పానికి నిదర్శనమని ఆయన అభినందించారు. దేశంలో బాక్సింగ్ ప్రతిభను మరింత ముందుకు తీసుకెళ్లే శక్తి నిఖత్‌లో ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వేదికపై మరోసారి తెలంగాణ కీర్తిని చాటి చెప్పిన నిఖత్‌పై రాష్ట్రం గర్వపడుతున్నదని మంత్రి గుర్తుచేశారు. ఆదిలాబాద్ నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన ఆమె ప్రయాణం రాష్ట్ర యువతకు మోటివేషన్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ రంగంలో తెలంగాణ చేస్తున్న పెట్టుబడులు, క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహం ఫలితాలు ఇలానే ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా దేశానికి మరెన్నో విజయాలు అందించి భారత్ జెండాను ఎగువన ఎగరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నిఖత్ బాక్సింగ్ ప్రపంచంలో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని అభిలషిస్తూ, ఆమె విజయానికి రాష్ట్ర, దేశ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# క్రింది స్థాయి ఉద్యోగులకు సన్మానం

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చార్ డబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ ఎల్లంబజార్లోని గ్రంథాలయంలో క్రింది తరగతి ఉద్యోగులైన కందుల లలిత, కందుల లక్ష్మి, రుద్ర రజితలను ఘనంగా శాలువాతో మొక్కలతో సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన ఇంట్లో మన తల్లి భార్య చెల్లె అక్కలు ఎలాగ ఇంటిని శుభ్రపరుస్తారో రుద్ర టైం కు వచ్చి మొత్తం శుభ్రం చేసి పుస్తకాలను పత్రికలను వీటిని అందరి పాఠకులకు సౌకర్యంగా ఉండేట ట్లు ఏర్పాటు చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని వాళ్లను సన్మానిస్తూ అభినందించడం జరిగినదన్నారు. పాఠకులు దీనిని గమనించి మన ఇల్లు లాగానే భావించి నిశ్శబ్దాన్ని పాటిస్తూ ఇతరత్న పాఠకులకు ఏ విధమైన ఇబ్బంది కలగ కుండా పుస్తకాలు మరి పత్రికల ద్వారా విజ్ఞానాన్ని పొందాలని అన్నారు. అలాగే సిబ్బంది కూడా మన వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. గ్రంథాలయం అనేది దేవాలయం లాంటిది అలాగే దీని ద్వారా విజ్ఞానాన్ని. వినోదాన్ని పొంది మానసిక ప్రశాంతతను పొందాలని అన్నారు. లైబ్రేరియన్ చిన్న బాబు మాట్లాడుతూ మా గ్రంధాలయ సిబ్బందిని గుర్తించి ట్రస్టు సన్మానించడం సంతోషకరమైన విషయం అన్నారు. అలాగే సన్మాన కర్తలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, లైబ్రేరియన్స్ చిన్నబాబు, పద్మారావు, రామచంద్రం, దయ్యాల శ్రీధరాచార్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యం

- బీజేపీ నూతన కార్యవర్గానికి ఈటెల రాజేందర్ ఆశీస్సులు
- కాషాయ జెండా ఎగురవేయాలన్న పిలుపు
- మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు నేతృత్వంలో సత్కార కార్యక్రమం
- పార్టీ బలోపేతం లక్ష్యంగా కీలక సూచనలు



**వేద న్యూస్, మేడ్చల్ :**

మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ఆత్మీయంగా అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, ప్రజల్లో బీజేపీ సిద్ధాంతాలను విస్తరించాలన్న లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించబడింది.కార్యకర్తలు 24 గంటలు పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని ఈటెల రాజేందర్ సూచించారు. పదవి అనేది బాధ్యతను పెంచేదని, పార్టీపై నిస్వార్థ నిబద్ధత ఉంటేనే ఆ పదవికి నిజమైన సార్థకత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి పార్టీని తీసుకెళ్లేలా వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు చేపట్టాలని నూతన కార్యవర్గాన్ని ఆయన కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయడం లక్ష్యంగా కృషి చేయాలని ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి పైస్థాయి వరకూ సమన్వయం బలోపేతం చేస్తే మాత్రమే ఎన్నికల్లో విజయం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీగా కట్టుబడి ఉండటం, వాటిని నిరంతరం పరిశీలించడం కార్యకర్తల ప్రధాన కర్తవ్యమని ఆయన అభిప్రాయపడ్డారు .తాను ఎల్లప్పుడూ స్థానికంగా ఉండి పార్టీ కార్యకలాపాలకు అందుబాటులో ఉంటానని, ఎప్పుడైనా పిలిస్తే వెంటనే వచ్చి సహాయం చేయడానికి సిద్ధమని ఈటెల రాజేందర్ తెలిపారు. నూతన కార్యవర్గం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు.

# 23న భారత్ బంద్‌కు మావోయిస్టుల పిలుపు



- దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని కేంద్ర కమిటీ పిలుపు
- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ అసంతృప్తి
- మావోయిస్టుల నిర్మూలనపై కేంద్ర వ్యూహం వేగవంతం

**వేద న్యూస్, డెస్క్:**

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన మావోయిస్టు పార్టీ నిరసనగా నవంబర్ 23న భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట విడుదలైన లేఖలో పోలీసులు హిడ్మా బృందాన్ని పట్టుకుని క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చూపించారని ఆరోపించింది. నవంబర్ 18న అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజే, మరికొందరు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు స్థానిక ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి అనంతరం ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామానికి తరలించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. మావోయిస్టు పార్టీ లేఖలో, ఇటీవలి నెలల్లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లకు ప్రతిస్పందనగా బంద్ అవసరమని పేర్కొంది. ఈ ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు, అందులో అగ్రనేత బసవరాజు మృతి చెందడం గమనార్హం. ఆ ఘటనపై కూడా పార్టీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' నేపథ్యంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రాబల్యం భారీగా తగ్గింది. భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు వేగవంతం చేయడంతో వందలాది మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో చనిపోవడం, మరికొందరు లొంగిపోవడం వల్ల పార్టీ బలహీనమైంది. 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. నవంబర్ 23న బంద్ పిలుపుతో మావోయిస్టుల స్పందన ఎలా ఉండబోతుందన్న దానిపై అధికారులు అప్రమత్తంగా నిఘా పెట్టారు.

# అరటి రైతులది అరణ్య రోదన..!

- ధర పతనంపై కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్



**వేద న్యూస్, అమరావతి :**

రాష్ట్రంలో అరటి రైతులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులపై వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సిరులు కురిపించే పంటగా ఉన్న అరటి నేడు రైతులకు నష్టాల గుంతగా మారిందని ఆమె పేర్కొన్నారు. టన్నుకు రూ.28 వేల నుంచి రూ.1,000కు పడిపోయిన ధరలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు.అరటి గెలలను పశువుల మేతగా పడేయాల్సిన స్థితి రాకూడదని, ఇది రైతు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని షర్మిల విమర్శించారు. ఉద్యానవన శాఖ స్పందించకపోవడం, ధరల పతనంపై సమీక్ష లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి, చివరకు వేలల్లో కూడా ఆదాయం రాకపోవడం రైతు కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గల్ఫ్, యూరప్ దేశాలకు అరటి ఎగుమతులు ఎందుకు తగ్గాయో వెంటనే సమీక్షించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఎగుమతులు నిలిచిపోవడం వల్ల స్థానిక మార్కెట్లలో ధరలు కుప్పకూలిపోయాయని, దీనిపై ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పింది. రైతుల నష్టాలను తగ్గించేందుకు అత్యవసరంగా ఎగుమతులు ప్రారంభించాలంటూ ఆమె విజ్ఞప్తి చేశారు.రైతులకు టన్నుకు కనీసం రూ.25 వేలు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వైఎస్ షర్మిల కోరారు. కూటమి ప్రభుత్వం రైతుల ఆక్రందన వినడానికే సిద్ధంగా లేదని ఆమె ఆరోపించారు. రైతు సంక్షేమంపై మాటలు మాత్రమే కాక, ఆచరణాత్మక చర్యలు తీసుకునే సమయం ఇదేనని ఆమె హెచ్చరించారు.

# మన్యం జిల్లా అభివృద్ధికి 'నవ దిశ'

- మంత్రి అచ్చెన్నాయుడు నేతృత్వంలో అభివృద్ధి -సంక్షేమ పథకాల సమగ్ర సమీక్ష
- పారదర్శక పరిపాలన- సమన్వయం పై స్పష్టమైన ఆదేశాలుం




**వేద న్యూస్, పార్వతీపురం :**

పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహించిన జిల్లా సమీక్ష కమిటీ (డీఆర్‌సీ) సమావేశానికి మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షత వహించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్, అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సమగ్రంగా మాంత్రిక సమీక్ష చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి దిశగా నడిపించేందుకు కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ముఖ్యంగా 'సూపర్ సిక్స్' హామీలు, పెంచిన పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజలకు వేగంగా అందుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి పౌరుడికి సుపరిపాలన అందించేందుకు పరిపాలనలో పారదర్శకత అత్యవసరమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కార దిశగా జరిగేలా అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధి పరుగు పెట్టించాలంటే ప్రజా ప్రతినిధులు - అధికారులు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. సీఎం చంద్రబాబు నినాదం "అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యం, ఫేక్ రాజకీయాలకు చెక్!" అని గుర్తు చేసిన మంత్రి అచ్చెన్నాయుడు, ఈ సందేశాన్ని ప్రతి అధికారి, కార్యకర్త గుండెల్లో పెట్టుకుని పని చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను నెలవారీగా సమీక్షిస్తూ వేగవంతం చేయాలని సమావేశం నిర్ణయించింది.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన నారా భువనేశ్వరి



**వేద న్యూస్, కుప్పం :**

ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఫ్రీ టికెట్‌పై ప్రయాణించి ప్రజల దృష్టిని ఆకర్షించారు. శాంతిపురం నివాసం నుంచి తుమ్మిసి వరకు ఆమె సాధారణ ప్రయాణికురాలిగా బస్సులో ప్రయాణించగా, ఆధార్ కార్డు చూపించి ఉచిత టికెట్ పొందారు. శాంతిపురం మండలం శివపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో స్థానికుల నుంచి సమస్యలు, వినతులు స్వీకరించిన భువనేశ్వరి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తుమ్మిసి పెద్ద చెరువులో జరిగిన జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్సు ప్రయాణం సందర్భంగా సహ ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలతో మాట్లాడుతూ ఉచిత బస్సు సదుపాయంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తర్వాత మాట్లాడుతూ భువనేశ్వరి, జలహారతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొన్నారు. కృష్ణా జలాలను కుప్పం ప్రాంతానికి తీసుకొచ్చి తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించిన చంద్రబాబు కృషిని ఆమె ప్రశంసించారు. కుప్పంలో 23 వేల కోట్ల పెట్టుబడులతో ఏడు పరిశ్రమలు ఏర్పాటైందనీ, అందులో మూడు పరిశ్రమలను మహిళల అభివృద్ధికి కేటాయించడం ఈ ప్రాంతానికి కొత్త అవకాశాలు తీసుకువచ్చిందని గుర్తుచేశారు. కుప్పం ప్రజల ఆశీస్సులు చంద్రబాబుపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా భువనేశ్వరి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సామగుట్టపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విలువల బడి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, పరమసముద్రం కేజీబీవీలో విద్యార్థులతో ముచ్చటించి వారికి మధ్యాహ్న భోజనంలో తోడయ్యారు. పర్యటన ముగింపు సమయంలో మార్గమధ్యంలో ఒక చిన్న దుకాణం వద్ద టీ తాగి, బిస్కెట్లు తింటూ స్థానికులతో సరదాగా మాట్లాడారు.

# కృష్ణా జలాలపై ఏపీ హక్కులు కాపాడాలి

**- మాజీ సీఎం వైఎస్ జగన్**




**వేద న్యూస్, అమరావతి :**

కృష్ణా నదీ జలాల పునర్విభజనపై రాబోయే కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ విచారణల్లో ఆంధ్రప్రదేశ్ తన హక్కులను ఏ విధంగానైనా రక్షించుకోవాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 763 టీఎంసీల ఆధారిత జలాల కేటాయింపును కోరుతున్న నేపథ్యంలో, ఈ డిమాండ్ ఆమోదమైతే ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు బలమైన తుది వాదనలు సమర్పించడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. జగన్ తన పత్రంలో టిడిపి ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరినే నేటి పరిస్థితులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఏకీకృత ఆంధ్రప్రదేశ్ కాలంలో 1996లో అల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంపు పనులు ప్రారంభమైనప్పుడు, రాష్ట్రవ్యాప్తంగా రైతులు, ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేసినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని పట్టించుకోలేదని జగన్ విమర్శించారు. ఆ నిర్లక్ష్యం కారణంగానే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు అల్మట్టి డ్యాం ఎత్తు పెంపుకు అనుమతులు ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు.అలాగే 2014లో టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కూడా కృష్ణా జలాలపై ఏపీ హక్కులను తెలంగాణకు వదిలేయడం, జలాల పంపకంపై బలమైన వాదనలు వినిపించకపోవడం వల్లే రాష్ట్రం నేడు ఇలాంటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని జగన్ పేర్కొన్నారు. తెలంగాణకు 763 టీఎంసీల కేటాయింపు జరిగితే, ఏపీకి అందే 512 టీఎంసీల నికర వాటాల్లో ఒక్క టీఎంసీ కూడా కోల్పోయినా దానికి పూర్తి బాధ్యత టిడిపి ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యమని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. విచారణల్లో ఏపీ హక్కులను కాపాడేలా ప్రభుత్వం చురుకైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణా జలాలు రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమని, వాటిపై హక్కులు కోల్పోవడం ఏ విధంగానూ సహించరాని విషయం అని జగన్ స్పష్టం చేశారు.

# పాకిస్థాన్ ఫైసలాబాద్‌లో గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

- బాయిలర్ విపరీతంగా పేలిపోవడంతో 15 మంది మృతి
- ఫ్యాక్టరీ యజమాని పరారం - మేనేజర్ అదుపులోకి
- ప్రమాద కారణాలు తెలియకపోవడంతో ఆందోళన




**వేద న్యూస్ డెస్క్:**

పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ గమ్ ఫ్యాక్టరీలో బాయిలర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో కనీసం 15 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని స్థానిక మీడియా తెలిపింది. పేలుడు తీవ్రత అంతగా ఉండటంతో ఫ్యాక్టరీ భవనం భారీగా దెబ్బతింది. చుట్టుపక్కల ఇళ్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని శిధిలాల్లో చిక్కుకున్న కార్మికులను వెలికితీసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. పేలుడు అనంతరం ఫ్యాక్టరీ యజమాని ఘటనాస్థలం నుంచి పరారైనట్లు సమాచారం. స్థానిక పోలీసులు ఫ్యాక్టరీ మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పేలుడుకి గల కారణాలు ఏమిటన్నది ఇంకా స్పష్టంగా తెలియకపోవడంతో విచారణ ప్రారంభమైంది. గతంలోనూ ఇలాంటి ఘటనలు పాకిస్థాన్‌లో తరచూ జరుగుతున్నాయి. పంజాబ్ సీఎం మరయం నవాజ్ షరీఫ్ ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల లోపాలే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణమని స్థానిక మీడియా తరచూ ప్రస్తావిస్తోంది. ఇదే ఫైసలాబాద్‌లో గత ఏడాది బాయిలర్ పేలుడు జరిగి 12 మంది చనిపోగా, వారం క్రితం కరాచీలోని బాణసంచా కేంద్రంలో పేలుడు సంభవించి నలుగురు మృతిచెందారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ముగ్గురు ఇన్స్పెక్టర్లు బదిలీ

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**


In pursuance of the orders issued vide reference cited above, the following Inspectors of Police of Warangal Police Commissionearte are transferred and posted to the places noted against them on administrative grounds with immediate effect.


| Sl. No. | Name of the Inspector of Police S/Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | E.Srinivas | PCR, Warangal attached to IT Core Cell | SHO, Mamnoor PS vice Sri O.Ramesh, Inpr transferred out |
| 2 | O.Ramesh | SHO, Mamnoor PS | VR, Warangal |
| 3 | A. Praveen | VR, Warangal | VR, Warangal and attached to IT Core Cell |

The ACsP - CSB, Mamnoor and CCRB are requested to take necessary action accordingly and relieve the above Inspectors of Police immediately, with instructions to report at their new places and intimate the date of relief to this office.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయిన వారిలో మామూనూర్ ఇన్స్పెక్టర్ ఓ రమేష్ వి.ఆర్ బదిలీ కాగా, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ఈ. శ్రీనివాస్ మామూనూర్ కు బదిలీగా,వి.ఆర్ లో విధులు నిర్వహిస్తున్న ఏ. ప్రవీణ్ ఐటీ కోర్ సెల్ బదిలీ అయ్యారు.

# జీ20 సదస్సుపై అమెరికా - దక్షిణాఫ్రికాల మధ్య మాటల యుద్ధం

- జోహన్నెస్‌బర్గ్ సదస్సును బహిష్కరించాలన్న అమెరికా నిర్ణయంలో మార్పులేదని స్పష్టం
- రామఫోసా చేసిన వ్యాఖ్యలను వైట్ హౌస్ ఘాటుగా ఖండింపు
- బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మాత్రమే అమెరికా ప్రతినిధి హాజరు




**వేద న్యూస్ డెస్క్:**

దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ20 సదస్సును బహిష్కరించాలన్న నిర్ణయంలో అమెరికా ఎలాంటి మార్పు చేయలేదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. సదస్సులో అమెరికా పాల్గొంటోందన్న దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దృష్టిని ఆకర్షించగా, వాటిపై అమెరికా ప్రభుత్వ ప్రతిస్పందన ఘాటుగా మారింది. ఈ వివాదంతో ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం చెలరేగింది. రామఫోసా మాట్లాడుతూ, అమెరికా సదస్సులో పాల్గొనడానికి అంగీకరించిందని వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ జీ20 వేదికపై ఉండటం అత్యవసరమని, ఇది సానుకూల పరిణామంగా భావిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రకటన అంతర్జాతీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. అయితే, ఈ వ్యాఖ్యలను అమెరికా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తీవ్రంగా ఖండించారు. “అమెరికా జీ20 సదస్సులో పాల్గొనడం లేదు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా తప్పు” అని ఆమె స్పష్టం చేశారు. అంతేకాదు, “అమెరికా అధ్యక్షుడి గురించి, మా దేశంపై ఇలాంటి అసత్య వ్యాఖ్యలు సహించబోవడం లేదు” అంటూ ఆమె కఠినంగా స్పందించారు. వచ్చే ఏడాది జీ20 సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్నందున, కేవలం బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మాత్రమే అమెరికా రాయబారి హాజరవుతారని ఆమె వివరించారు. అయితే, ప్రభుత్వ స్థాయిలో బహిష్కరించినా, జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన బిజినెస్ 20 సమావేశంలో అమెరికా వాణిజ్య సంస్థలు పాల్గొనడం విశేషంగా మారింది. దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి మైనారిటీ రైతులపై అక్కడి ప్రభుత్వం చేపడుతున్న విధానాలను ట్రంప్ ప్రభుత్వం గత కొంతకాలంగా తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంతో జీ20 బహిష్కరణ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం మీద, రాబోయే సదస్సు ముందు అమెరికా - దక్షిణాఫ్రికాల మధ్య సంబంధాలు మరింత ఉద్రిక్త దశలోకి వెళ్లినట్టు కనిపిస్తోంది.

# తేజస్ యుద్ధవిమానం దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో కలకలం

- ప్రదర్శన సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఫైటర్ జెట్
- పైలట్ పరిస్థితిపై స్పష్టత లేకపోవడంతో ఆందోళన
- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్పందన కోసం ఎదురు చూస్తున్న అధికారులు

**వేద న్యూస్ డెస్క్:**



దుబాయ్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఎయిర్ షోలో భారత స్వదేశీ యుద్ధవిమానం తేజస్ కుప్పకూలిన ఘటన కలకలం రేపింది. శుక్రవారం మధ్యాహ్నం ప్రదర్శనలో భాగంగా అద్భుత గాల్లోకాసులు చూపిస్తున్న సమయంలో విమానం ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి భూమిని ఢీకొట్టింది. ఢీకొన్న క్షణంలోనే దట్టమైన మంటలు ఎగసిపడడంతో అక్కడున్న వేలాది మంది ప్రేక్షకులు భయాందోళనకు గురయ్యారు. దుర్ఘటన తర్వాత వెంటనే సంఘటన ప్రదేశాన్ని భద్రతా సిబ్బంది చుట్టుముట్టి రక్షణ చర్యలు ప్రారంభించారు. ప్రమాదం జరిగిన తీరు తీవ్రతను పరిశీలిస్తే పైలట్ ప్రాణాలతో బయట పడే అవకాశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, పైలట్ పరిస్థితిపై ఇంకా అధికారిక సమాచారం బయటకు రాలేదు. చిత్రీకరించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనపై భారత్ వైమానిక దళం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రమాదానికి కారణాలు ఏమిటి? సాంకేతిక లోపమా? లేక ప్రదర్శనలో జరిగిన అకస్మాత్ సమస్యేనా? అనేదంపై స్పష్టత కోసం చాలా దేశాల రక్షణ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. తేజస్ ప్రదర్శన ఎల్లప్పుడూ ఎయిర్ షోలలో ప్రధాన ఆకర్షణగా ఉండటంతో ఈ ప్రమాదం అంతర్జాతీయంగా కూడా దృష్టిని ఆకర్షించింది.తేజస్ యుద్ధ విమానం పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ రూపొందించిన అత్యాధునిక ఫైటర్ జెట్. భారత చర్చనీయాంశమైంది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభం కానుందనే సమాచారం అందుతున్నా అధికారిక వివరాలు వెల్లడి కావడానికి ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది.

# క్రేన్ కూలి ఉపాధ్యాయురాలు మృతి

**అమరావతి వేద న్యూస్:**



ఏపీలో విషాదం చోటు చేసుకుంది. తరగతి గదిలోకి వెళ్తున్న ఉపాధ్యాయురాలి పై క్రేన్ కూలి మృతి చెందారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరంలోని ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శుక్రవారం కళావేదికను క్రేన్ సహాయంతో స్లాబ్ వేసేందుకు సామగ్రి పైకి తరలిస్తుండగా ఒక్కసారిగా ప్రమాదవశాత్తు క్రేన్ కూలింది. అదే సమయంలో ఇంగ్లిష్ టీచర్ జోష్నా భాయ్(45)పై సామగ్రి పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను వెంటనే తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న హోంమంత్రి అనిత మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# బిహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు వేదిక

**వేద న్యూస్ డెస్క్ :**



పదోసారి బిహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి కొత్త రికార్డు సృష్టించిన జేడీయూ నాయకుడు నితీశ్ కుమార్, కూటమి సమగ్రతను కాపాడేందుకు కీలకమైన హోం శాఖను వదిలేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపింది. 20 ఏళ్లుగా తనవద్దే ఉన్న ఈ శాఖను త్యాగం చేసి ఉపముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీకి అప్పగించడం, బీజేపీ బిహార్ రాజకీయాల్లో డ్రైవింగ్ సీట్‌లోకి వచ్చిందనే విశ్లేషణకు బలం చేకూరుస్తోంది. ఇటీవల ముగిసిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బిహార్‌లో భారీ మెజారిటీ సాధించింది. రెండు వందలకుపైగా సీట్లతో స్పష్టమైన ఆధిక్యం సాధించిన తర్వాత కూటమి నేతగా ఎంపికైన నితీశ్ కుమార్ నవంబర్ 20న గాంధీ మైదానంలో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనంతరం కూటమి ఎమ్మెల్యేలు నొచ్చుకోకుండా ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించి, మంత్రివర్గ కూర్పుపై వ్యూహాలు రచించారు. ఈ ప్రక్రియలో కీలకమైన హోం శాఖను బీజేపీ కోరగా, జేడీయూలోని కొందరు ఎమ్మెల్యేలు కూడా ఆసక్తి చూపారు. ఒత్తిడులు, రాజకీయ చర్చల నేపథ్యంలో నితీశ్ చివరకు హోంను బీజేపీకి అప్పగించారు. మరో ఉపముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హాకు భూమి- రెవెన్యూ, గనులు, భూగర్భ శాఖల బాధ్యతలు అప్పగించారు. ఆరోగ్యం - న్యాయ శాఖలను మంగళ్ పాండేకు, పరిశ్రమల శాఖను దిలీప్ జైస్వాల్‌కి కేటాయించారు. ఈ తాజా కేబినెట్ సమీకరణతో బిహార్‌లో కొత్త శక్తి సమతుల్యం వెలుగులోకి వచ్చింది. జేడీయూ - బీజేపీ మధ్య శక్తి పంపిణీ ఎలా ఉండబోతోందన్న దానిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది. కూటమిలోని ఒత్తిడులను సమతుల్యం చేయడంలో నితీశ్ తీసుకున్న ఈ నిర్ణయం కీలక రాజకీయ మలుపుగా భావిస్తున్నారు.